01ATP30F_01ATP30F.qxd 30-09-2025 PM 10:39 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 01 అక్టోబర్ 2025 పేజీలు : 04

# కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సి.ఆర్.పాటిల్‌తో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భేటీ



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతోపాటు కలిసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌ను కలిసి సీఎం, ఆర్థిక మంత్రి తదితరులు

-కూటమి నాయకులతో కలిసి వివిధ అంశాలపై చర్చ

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, జలశక్తిశాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌లో దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. మధ్యాదపూర్వక భేటీ సందర్భంగా ఇరువురు మంత్రులను వారు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తగ్గించిన జీఎస్టీ స్లాబ్ రేట్లు, ప్రాజెక్టులు తదితర అంశాల పై చర్చించినట్లు పౌరసంబంధాల శాఖ తెలియజేసింది. ఈ భేటీలో వారి వెంట కేంద్ర మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్‌తోపాటు కూటమి కు సంబంధించిన పలువురు ఎంపీలు ఉన్నారు.

# దసరా మహోత్సవ నిర్వహణ అద్భుతం



దసరా ఉత్సవాలలో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవ వేడుకలు అద్భుతంగా ఉన్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కొనియాడారు దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీ మహాదుర్గ అవతారంలో ఉన్న అమ్మవారిని అర్బన్ ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ప్రజలు అమ్మవారి కృపతో ఈ సంవత్సరం సకాలంలో పంటలు పండి రైతాంగం ,వ్యాపారులు ,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడం అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలుపుతూ రాష్ట్రంలోని ఏ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేయని విధంగా వినూత్నంగా పాలకవర్గం , సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని బ్యాంక్ అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా తెలుగు వారి సంస్కృతిని పండుగలను భవిష్యత్ తరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతిని కాపాడిన వారు అవుతున్నారని ,అనంతపురంలో జాతీయ బ్యాంకులు, కార్పొరేట్ బ్యాంకులు ఎన్ని ఉన్నా అర్బన్ బ్యాంకుకు సాటి రావని, నీతి నిజాయితీ నిబద్ధత ఉన్న. చదువుకున్న వ్యక్తిని చైర్మన్‌గా ఎన్నుకోవడం విద్యావంతులైన అనుభవజ్ఞులైన,పాలకవర్గం వస్తే ఎలా ఉంటుందో అభివృద్ధి అనేది చేసి చూపించారని కితాబునిచ్చారు .వీరందరూ ప్రజలకు వీలైనంత ఇంకా ఎక్కువ సేవ చేయాలనీ తెలియజేశారు,22000 మంది పేద,మధ్య తరగతి కుటుంబాలకు లోనింగ్ చేయడం ఆషామాషీ కాదన్నారు, చెప్పులు కుట్టేవారినుంచి, తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసే వారికీ, కూరగాయల, పండ్ల వ్యాపారులకు , చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ రుణాలు ఇచ్చి వడ్డీ వ్యాపారులనుంచి రక్షిస్తున్నారని అభినందిచారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సి ఇ ఓ విజయభాస్కర్ ,బ్రాంచ్ మేనేజర్లు ,మరియు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం ,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సుంకర రమేష్ ,గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,వడ్డే వేంకటాద్రి ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా ముందుండాలి

- ధర్మవరం అభివృద్ధి నా లక్ష్యం - మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

ప్రతి గ్రామం, ప్రతి పట్టణము అభివృద్ధి దిశలో ముందుండాలని, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా రోడ్లు, వంతెనలు, కాల్వలు, భవనాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటికే జరుగుతున్న రహదారుల పనుల పురోగతిని సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధం, మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా, ప్రజారోగ్యం వంటి అంశాలపై సవివరంగా విచారించారు. పట్టణంలో చెత్త సేకరణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన నా ప్రథమ కర్తవ్యం. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో సమస్యలు పరిష్కారమయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తాము అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# నేడు యన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందనీ మరియు సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు మరియు అస్వస్థత, వితంతువులు వారి కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య, వైకల్యం ఉన్న వ్యక్తులకు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్య కారులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మరియు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని మరియు వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2025 నెలకు సంబంధించి అనంతపురము జిల్లాలో 2,79,933 పించనుదారులకు రూ.124.77 కోట్లు ప్రభుత్వ నిధులు విడుదల చేయబడినవనీ, అక్టోబర్ నెల పెన్షన్లను 1వ తేదీన పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. అక్టోబర్ నెలకు సంబంధించి అక్టోబర్ 1వ తేదిన పించను పంపిణి ఉదయం 7.00 గంటలకు గ్రామ మరియు వార్డ్ సచివాలయ సిబ్బంది ద్వారా పించనుదారుని ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయబడుతుంది. పించనుదారులు అక్టోబర్ 1వ తేదిన తమ తమ ఇంటి దగ్గరే ఉండి పించను మొత్తాన్ని పొందగలరని కోరడమైనది. ఎవరు కూడా పింఛను కొరకు సచివాలయాలకు గాని మరియు ఏ ఇతర కార్యాలయాలకు గాని వెళ్ళవలసిన అవసరం లేదు. మొదటి రోజే పించనుదారులందరికి పించను పంపిణీ చేస్తారు. ఎవరైతే మొదటి రోజు ఏదేని కారణం చేత పించను పొందలేదో వారికి రెండవ రోజు అనగా 02.10.2025 తేదీన గాంధీ జయంతి సెలవు దినము అయినందున పించను పంపిణీ 03.10.2025 తేదీన జరుగుతుంది. పించనుదారులు ఈ మార్పును గమనించి, 03.10.2025 తేదీన సచివాలయము దగ్గరకు వెళ్లి మధ్యాహ్నాం 2 గంటల నుండి 5 గంటల వరకు పించను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# 10న అంబేద్కర్ స్మృతివనం, అమరాపురం బస్టాండ్ రోడ్డుకు భూమిపూజ

- నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు - శ్మశానవాటిక లేని ఎస్సీ కాలనీ లేకుండా చర్యలు
- 10న వంద ఎస్సీ కాలనీలకు శ్మశానవాటికల కేటాయింపు - 15న నియోజకవర్గంలో 15వేల ఇళ్ల పట్టాల పంపిణీ



ఎస్సీ, ఎస్టీ నేతలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



ఎస్సీ, ఎస్టీ నేతలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో అంబేద్కర్ స్మృతివనం మరియు అమరాపురం బస్టాండుకు సీసీరోడ్డు నిర్మాణాలకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలను అక్టోబర్ 10న నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ నేతలు, కార్యకర్తలు జయప్రదం చేయాలని నియోజ కవర్గ ఎస్సీ, ఎస్టీ నేతలు, కార్యకర్తలకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమ ండలి సభ్యులు ఎం.ఎస్.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి సమావేశాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడు తూ: నియోజకవర్గంలోని చెరువులు అన్నిం టికీ కృష్ణా జలాలు తెస్తాం, చెరువులు అన్నీ నింపుతాం. ఈ చెరువుల్లో నింపిన నీళ్లకు జలహారతి ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబా బుగారు త్వరలోనే మడకశిర నియోజకవర్గానికి రాబోతున్నారు. మడకశిర నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు పూర్తి సహాయ సహకా రాలు అందిస్తున్నారు. నియోజక వర్గానికి నీళ్లు, పరిశ్రమలు, సోలార్ ప్రాజె క్టులు తెచ్చాం. రైతులను అన్నివిధాలా ఆదుకుం టున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 8 నెలలుగా నియోజకవర్గంలో అభి వృద్ధి కార్యక్రమా లను నిర్విరామంగా నిర్వహిస్తున్నాం. మడకశిర నియోజ కవర్గానికి ముఖ్య మంత్రి చంద్రబాబుగారు 15వేల ఇళ్లను మంజూరు చేశారు. నియోజక వర్గంలో రూ.14కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత పాలనలో ఇవే రోడ్లు దరిద్రంగా ఉండేవి. అనేకమంది అమా యక ప్రజలు రోడ్లు సరిగా లేక రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోయా రు, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సీ కాలనీల్లో త్వరలోనే డ్రైనేజీ లు, సీసీరోడ్లు, తాగునీటి పైపులైన్లు నిర్మిస్తాం. ఎస్సీ కాలనీలన్నింటినీ అభి. వృద్ధి చేస్తాం. నియోజకవర్గంలో శ్మశానవాటికలు లేని ఎస్సీ కాలనీలు ఉండకూడదనే ఉద్దేశంతో చిత్తశు ద్ధితో పనిచేస్తున్నాం. శ్మశానవాటికలు లేని ఎస్సీ కాలనీలను గుర్తిస్తున్నాం. త్వరలోనే ప్రతి ఎస్సీ, ఎస్టీ కాలనీలకు శ్మశాన వాటికలను మంజూరు చేస్తాం. అక్టోబర్ 10న నియోజకవర్గంలోని 100 ఎస్సీ కాలనీలకు శ్మశాన వాటికల కేటాయింపు చేస్తున్నాం. అక్టోబర్ 15న పేదలకు 15వేల ఇళ్ల స్థలా లకు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లు మరియు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తాం. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరంతరం అందు బాటులో ఉంటున్నాం. ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలు చెప్పినా సకాల ంలో స్పంది స్తున్నాం, సమస్యను పరిష్కరిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్ర బాబు గారు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గ్రామాల్లో విస్తృతంగా వెలుగులోకి తీసుకురావాలి. గతంలో మడకశిర నియోజక వర్గంలో ఎస్సీల్లో టీడీపీకి సానుభూతి లేదు అనేవారు. కానీ నేడు టీడీపీకి ఎస్సీల్లో బలం పెరిగింది. రానున్న కాలంలో నియోజకవర్గంలో పార్టీని మరింత బలపర్చే ందుకు ఎస్సీ, ఎస్టీలు కంకణం కట్టుకుని పనిచేయాల్సిన అవసరం ఉంది. 10న జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎస్సీ, ఎస్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో చిక్కుకున్న నిజాంను వారం రోజుల్లో అనంతకు తీసుకొస్తాం

-నిజాం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



నిజాం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, టిడిపి నాయకులు

**అనంతపురం సెప్టెంబరు 30 ప్రభాతవార్త**

ఉపాధి కోసం సౌదీ అరేబియా దేశానికి వెళ్లిన అనంతపురం నగరంలోని అజాద్‌నగర్‌కు చెందిన నిజాం అక్కడ చిక్కుకున్నాడని వారంలో రోజుల్లో అనంతపురంకు తీసుకొస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులకు హామి ఇచ్చాడు. మంగళవారం ఎమ్మెల్యే నిజాం కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడియో కాల్‌ద్వారా నిజాంను తనతో పాటు మంత్రి నారా లోకేష్ కార్యాలయ సిబ్బంది పరామర్శించి ధైర్యాన్ని నింపామన్నాడు. ఉపాధి కోసం ఓ ఇంట్లో డ్రైవర్‌గా చేరిన తర్వాత వేధింపులు అధికమై, నిత్యం దాడులు చేస్తూ చిత్ర హింసలకు గురిచేస్తూ, ఇంటినుంచి బయటకు గెంటేయడంతో తినడానికి తిండిలేని దుర్భర పరిస్థితి ఎదుర్కొంటూ వీడియో సందేశం పంపించిన విషయం విధితమేనన్నాడు. ఈ సందేశంలో తనతో పాటు సిఎం, డిప్యూటి సింఎ, మంత్రి లోకేష్‌ను తనను రక్షించాలని వేడుకుంటున్నట్లు వీడియో పంపించాడని, తక్షణం నిజాం ఇంటికి తనతో పాటు టిడిపి నాయకులు వెళ్లామన్నాడు. ఈ కార్యక్రమంలోనే తన స్నేహితుల ద్వారా సౌదీలో జెడ్డాలో వున్న ఎపి అసోసియేషన్‌కు నిజాంను అప్పజెప్పామన్నాడు. జెడ్డా నుంచిసౌదీ రాజధాని రియాద్‌కు నిజాంను తీసుకొచ్చి అక్కడ నుంచి అనంతపురం కు తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించాడు. గతంలో సౌదీలో డ్రైవర్‌గా 10ఏళ్ల పాటు నిజాం పనిచేసి వచ్చాడని, అయితే ఇటీవల తన కుమారుడికి కిడ్నీ సమస్య వచ్చి రూ.12లక్షలు ఖర్చు అయిందని, ఈ అప్పును తీర్చడానికి మళ్లీ సౌదీకి వెళ్లాడని నిజాం భార్య రేష్మ, ఎమ్మెల్యేకు తెలిపింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వైద్యానికి చేసిన ఖర్చును సిఎంఆర్ఎఫ్ ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటానని, అలాగే స్వంత ఇల్లు మంజూరు చేస్తానని హామి ఇచ్చాడు. అదేవిధంగా ఢిల్లీలో బిజీగా వున్న మంత్రి లోకేష్ సైతం నిజాం దీనస్థితిపై ఆరా తీసి తన కార్యాలయంలోని సిబ్బందిని అప్రమత్తం చేశాడన్నాడు. పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు గౌస్‌మోహిద్దీన్, రాయల్ మధు, సరిపూటి రమణ, సుధాకర్ యాదవ్, నారాయణస్వామి యాదవ్, బొమ్మినేని శివ, తాజుద్దీన్, ఫిరోజ్ అహ్మద్, జనబలం బాబా, చేపల హరి, ఇస్మాయిల్, పూలబాష, ఓంకార్‌రెడ్డి తదితరులు వున్నారు.

# మహిషాసుర మర్దిని రూపంలో కటాక్షించిన అమ్మవారు

**అనంతపురం కల్చరల్ సెప్టెంబర్ 30(ప్రభాతవార్త)**

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అనంతపురం నగరంలోని వివిధ ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు సాక్షాత్కరిస్తూ వారిని ఆధ్యాత్మిక బరంపరలో కొనసాగేలా చేస్తుంది. పాత ఊరులోని శ్రీ వాసవి కన్య కన్యకా పరమేశ్వరి సన్నిధానంలో అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు సాక్షాత్కరించారు. శ్రీ శంకర మఠంలో శారదా పరమేశ్వరి రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. యాగశాలలో వేదపండితులు కలశ పూజ, రుద్రాభిషేకం, గణపతి అథర్వశీర్షం 21 సార్లూ,మన్యు సూక్త పారాయణ హోమం హనుమత్ హోమం, పూర్ణాహుతి,మహా మంగళహారతి, ప్రసాదవితరణ సాయంత్రం ఊంజల్ సేవ,రథోత్సవం నిర్వహించారు.హెచ్ ఎల్ సి కాలనీ చాముండేశ్వరి ఆలయంలో మహిషాసుర మర్దినిగా, శివకోటి దేవస్థానంలో శ్రీ లలితా శివకామేశ్వరి దేవి సమేత శ్రీ శివ కామేశ్వర స్వామి. చండీ పారాయణం, సువాసినలచే కుంకుమార్చనలు, శ్రీ మండపంలో మహాలక్ష్మీ దేవి గా దర్శనం ఇచ్చారు. తపోవనం నందులి శ్రీ వేద గాయత్రి దేవాలయంలో శ్రీ వేద గాయత్రీ అమ్మవారు శ్రీ వన దుర్గ దేవి అలంకారంతో భక్తులను కరుణించారు. ఉమానగర్ లోని శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయం పసుపు కొమ్మల అలంకారం భక్తులకు సాక్షాత్కరించారు. శ్రీ జ్ఞానపీఠంలో ఉదయం విశేష హోమాలు పూర్ణాహుతి నిర్వహించారు. హెచ్‌ఎల్సీ కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు శ్రీ దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు.శివ బాలయోగి ఆశ్రమంలో అమ్మవారికి విశేష పూజలు హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం కన్యకాలతో కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు.



హెచ్.ఎల్.సి కాలనీలోని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు



శివకోటి ఆలయంలో



శ్రీ శివ బాలయోగి ఆశ్రమంలో



పాత ఊరిలోని అమ్మవారు



కొత్తపూరు అమ్మవారిశాలలో

**నీ దారి నీదే..**
**నా దారి నాదే..!**
**పండుగ పూట**
**పస్తులేనా..?**
**సింగిల్ విండో**
**అధ్యక్షుడు కేశన్న పై**
**హత్యాయత్నం**
**నివేదికలు పంపాం..**
**నిక్కచ్చిగా అమలు**
**చేస్తాం**

4 >>

02ATP27_02ATP27.qxd 30-09-2025 PM 10:41 Page 1



## షర్మిల మాటలు అర్థరహితం... విహెచ్‌పి

రాయదుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


మాట్లాడుతున్న అధ్యక్షులు

తిరుమల తిరుపతి దేవస్థాన వారు దళిత వాడల్లో దేవాలయాలు నిర్మించాలని తలపెట్టిన కార్యక్రమాన్ని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షలు షర్మిల విరుద్ధంగా మాట్లాడ్డం ఆర్థరాహితమని రాయదుర్గం విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం విలేకర్లుతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఐదు వేల దేవాలయాలను రాష్ట్రంలోని దళిత వాడల్లో నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని విశ్వహిందూపరిషత్ రాయదుర్గంశాఖ అధ్యక్షులుమద్దిలేటి సత్యనారాయణ తెలిపారు. దీనిని విశ్వ హిందూ పరిషత్ స్వాగతిస్తున్నదని తెలిపారు. అయితే కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల టిటిడి చేయబోతున్న ఈ కార్యక్రమాన్ని రాజకీయం చేయడం తగదని హితవు చెప్పారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ దళితులను వాడుకొని రాజకీయ లబ్ది పొందటమే తప్ప వారిఅభివృద్ధికి గాని, ఆత్మగౌరవాన్ని పెంచేందుకు గాని ఎప్పుడూ పాటుపడలేదని తెలియజేసారు. దళితులను దేవాలయాలకు దూరం చేస్తే మత మార్పిడులకు సులభం అవుతుందనేది ఆమెఉద్దేశ్యంగా కనపడుతుందని అన్నారు. రాష్ట్రంలో దళితులను అడ్డుపెట్టుకొని మత మార్పిడులు చేసి భారీగా లబ్దిపొందిన కుటుంబం ఆమెదనీపేర్కొన్నారు. రాష్ట్రంలో దేవాలయాల నుంచి వచ్చే వేలకోట్ల ఆదాయాన్ని చర్చిలు, మసీదులకు ప్రభుత్వం పంచిపెడుతున్న విషయం ఆమెకు తెలియదా అని విశ్వ హిందూ పరిషత్ సూటిగా ప్రశ్నిస్తున్నదనీ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ,షర్మిల ఇలాంటి రాజకీయ ఉద్దేశిత ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని, దేశంలో మెజారిటీగా ఉన్న హిందువుల మనోభావాలను గౌరవించాలని లేదంటే హిందువులు ఎక్కడికక్కడ నిలదీసి ప్రశ్నించేరోజు త్వరలోనే వస్తుందని విశ్వ హిందూ పరిషత్ హెచ్చరిస్తున్నదనీ తెలియజేశారు. షర్మిల చేసిన వ్యాఖలను ఉపసంహరించుకుని హిందువులకు క్షమాపణ చెప్పాలని విశ్వ హిందూ పరిషత్ గట్టిగా డిమాండ్ చేస్తున్నాదని తెలియజేశారు.

## గుండెపోటుతో కూలి మృతి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


గుండెపోటుతో మృతి చెందిన రాము

మండల పరిధిలోని భైరసముద్రం గ్రామానికి చెందిన హరిజన పాతన్న కుమారుడు రాము.45 పొలంపనులకు వెళ్లి గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసింది. వివరాలలోకి వెళితే భైరముద్రం గ్రామానికి చెందిన హరిజన రాము గత 20 సంవ త్సరాలుగా కర్ణాటకలోని దావనగేరి పక్కన పల్లెలో వివాహం చేసుకొని అచ్చటనే పనులను చేసుకుంటూ జీవన సాగించేవాడు గత మూడు నెలల క్రితం బై రసముద్రం గ్రామానికి వచ్చి పనులు చేసుకుంటూ ఉండేవాడు ఈ దినం గొల్ల రవి వ్యవసాయ పొలం నందు తోటి మిత్రులతో కలసి మామిడి మొక్కలు నాటడానికి వెళ్లి సుమారు నాలుగు గంటలపాటు పనిచేస్తూ భోజనం చేసిన తర్వాత అలసటగా ఉందని ఎద నోస్తుందని మిత్రులకు చెప్పగా వారు రెస్ట్ తీసుకోమని చెప్పడం జరిగింది కానినొప్పి అధికం కావడా తో కుప్ప కూలి పోయాడు తోటి సహచర కూలీలు హుటా హుటిన ద్విచక్ర వాహన ్న బ్రహ్మ సముద్రం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి చికిత్స నిమిత్తం తీసుకురాగా వైద్యులు పరీక్షింది చనిపోయాడని తెలియ చేశారు.మృతునికి భార్య ఆనందమ్మ.ఒక కుతురు కలదని బంధువులు తెలి చేశారు.

## వ్యాగ్ర అలంకారంలో వీరభద్ర స్వామి

అగళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


వీరభద్రస్వామిని అలంకరించిన దృశ్యం

మధూడి వీరభద్రస్వామి, లక్ష్మి రంగనాథస్వామి దసర శరన్నవరాత్రి వేడుకలను రోజుకోరూపంలో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కలిశ స్థాపన, పట్టాబిషేకం, నిత్య పూజ, పత్తిన సేవ స్వామివారికి కాశీ అలంకారం, సరస్వతి అలంకారం, కొల్హాపురమ్మ దేవి ఉత్సవం గ్రామంలో ఊరేగింపు దుర్గాష్టమి పత్తిన సేవతోపాటు మంగళవారం ప్రత్యేకంగా వీరభద్రస్వామిని వ్యాగ్ర అలంకారంలో అలంకరించారు. స్వామివారిని మంగళవారం వివిధ రకాల పూలు, ఆభరణాలతో అలంకరించి ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. మహామంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగించారు.

## భక్తి శ్రద్దలతో దుర్గాష్టమి పూజలు

డి.హిరేహాళ్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

దుర్గాష్టమిని పురస్కరించుకుని శ్రీలలిత త్రిపుర పరమేశ్వరి ఆలయంలో ఆలయ నిర్వాహకులు నాగళ్ళి రాజు ఆయన సతీమణి నాగళ్ళి పుష్పావతి దంపతులు అమ్మవారికి విశేష పూజలు జరిపించారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని శివలింగరుడాస్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసిన శ్రీ లలిత త్రిపుర పరమేశ్వరి అమ్మవారిని నాగళ్ళి దంపతులు అర్చకులు, భక్తులతో కలిసి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి


హోమం నిర్వహిస్తున్న నాగళ్ళి దంపతులు

పలు రకాల పూజలు, హోమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో శరన్నవరాత్రి పూజల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా శ్రీ లలిత త్రిపుర పరమేశ్వరి అమ్మవారిని పూల మాలలు, నిమ్మ కాయల హారంతో ప్రత్యేకంగా అలంకరించి పలు రకాల పూజలు జరిపించారు. నాగల్లి దంపతులు కుమారులు, భక్తులతో కలిసి ఉదయం నుండి అమ్మవారికి వివిధ రకాల పూజలు నిర్వహించారు. పూజల్లో భాగంగావేదపండితుల ఆధ్వర్యంలో శ్రీలలిత త్రిపుర పరమేశ్వరి పఠనము, హోమం, శ్రీ గణపతి హోమం, నవగ్రహం హోమం, శ్రీదుర్గా పరమేశ్వరి హోమం పూజలు చేశారు. అనంతరం మహిళ భక్తులచే శ్రీలలిత సహస్ర నామ స్తోత్రం, శ్రీవిష్ణుసహస్ర నామస్తోత్రం, శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి పూజతో పూజలు ముగించారు. అమ్మవారి పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నాగళ్ళి దంపతులు ఆలయ ప్రాంగణంలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నసంతర్పణ సౌకర్యం కల్పించారు.

## దుర్గాదేవి అలంకారంలో వేంకటరమణ స్వామి

బెలుగుప్ప, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండల పరిధిలో బూదిగుమ్మ రాంసాగ్రంలో దసర శరణ్ణవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు పురస్కరించుకుని వేంకటేశ్వర స్వామి దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి గ్రామ ప్రజలు ఉదయాన్నే పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించి వచ్చిన భక్తాదులందరికీ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులు భక్తి శ్రద్దలతో స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రాత్రి వేలలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. తగ్గపర్తి గ్రామంలో తగ్గపర్తమ్మ ఆలయంలో అమ్మవారికి దుర్గాదేవి అలంకారాన్ని చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## డిజిటల్ బుక్‌తో వైఎస్ఆర్ కార్యకర్తలకు భరోసా

బెలుగుప్ప, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


డిజిటల్ బుక్ పోస్టర్లను విడుదల చేస్తున్న మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు

అన్యాయాలపై ప్రశ్నిస్తున్నందుకు కేసులు పెట్టినా భయపడాల్సిన పనిలేదని ప్రతి వైఎస్ఆర్‌సిపి కార్యకర్త డిజిటల్ బుక్కులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. మంగళవారం బెలుగుప్ప మండల కేంద్రంలో వైఎస్ఆర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బెలుగుప్ప మండల కన్వీనర్ చిన్న మచ్చన్న, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ బుక్కలో నమోదు చేసిన సమస్యలు నేరుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వెళ్తున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. కార్యకర్తలు క లిసి కట్టుగా పని చేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు లేదన్నారు. చంద్రబాబు చెంత చేరి నందమూరి తారకరామారావుకు చెడ్డపేరు తెచ్చే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన అడుగు జాడల్లో జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజలకుఉ మేలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. అందులో భాగంగా డిజిటల్ పోస్టర్లను మండల నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నరగన్న, పురుషోత్తం, సంతోష్‌రెడ్డి, భరత్, కరుణాకర్, రాజు, తాతన్న, కుళ్లాయప్ప, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న పెనుబోలు వాసి

రామగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న పెనుబోలు వాసి

మండలంలోని పెనుబోలు గ్రామాని కి చెందిన బాల గొండ గంగాధర్‌కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవవర్మ నుంచి డాక్టరేట్ అందుకు నాన్నరు. ఈయన చరిత్రలో సర్వేపల్లి రాధాకృష్ణన్, నీలం సంజీవరెడ్డిలపై విమర్శనాత్మక విశ్లేషణపై ఆచార్య సుధారాణి పర్యవేక్షణలో పూర్తి చేశాడు. దీంతో ఆయన ఈ డాక్టరేట్ అందుకున్నారు. ఈయన గత 30 ఏళ్ల నుంచి కడపలో పలు ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకునిగా పని చేస్తున్నారు. ఈయన ఇంటర్ నుంచి డిగ్రీ వరకు అనంతపురంలో ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. అదే విధంగా ఇంతకు మునుపు కూడా ఆయన పలు అవార్డులను అందుకున్నారు. ఈయన డాక్టరేట్ పొందడంపై గ్రామస్తులు, బంధువులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## న్యాయమైన డిమాండ్లను తీర్చాలని పీహెచ్సీ వైద్యుల సమ్మె



సమ్మె నిర్వహిస్తున్న పీహెచ్సీ వైద్యులు

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పీహెచ్సీ) వైద్యులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెలోకి దిగారు. పుట్టపర్తి డీఎంహెచ్వో కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మెలకు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ మద్దతు ప్రకటించి వైద్యులతో కలిసి పాల్గొన్నారు.సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర మాట్లాడుతూ, ఎంత క్లిష్టమైన పరిస్థితుల్లోనైనా ప్రజలకు వైద్య సేవలు అందించామని, కానీ ప్రభుత్వానికి తమ డిమాండ్లను తీర్చడానికి ఇష్టంలేకపోవడం విచారకరం అని అన్నారు. ముఖ్యంగా ఇన్ సర్వీస్ పిజీ కోటా పునరుద్ధరణ,టైం బౌండ్ ప్రమోషన్లు.నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు 50 మూలవేతనం గిరిజన బత్యంగా ఇవ్వడం.ఈ అంశాలను ఇప్పటికే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తెలియజేశామని, కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో సమ్మె తప్పనిసరైందని రాజేంద్ర తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చేవరకు సమ్మె విరమించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## మండలం లో ఎమ్మెల్యే పర్యటన

శెట్టూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.


మండల కన్వీనర్ ఫైల్ ఫోటో.

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు 01102025 న ఉదయం 08:00 గంటలకుశెట్టూరు మండలం చెర్లోపల్లిగ్రామ పంచాయితీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో పాల్గొన్నానున్నారు. మండలంలోని కూటమి నాయకులు అనుబంధ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, డీలర్లు, వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు,యానిమేటర్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## దుర్గ అలంకారంలో లేపాక్షి దుర్గమ్మ

-ఆలయ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


దుర్గ అలంకారంలో లేపాక్షి దుర్గమ్మ


అన్నదానం నిర్వహిస్తున్న జయరామప్ప కుటుంబసభ్యులు

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్ర ఆలయంలో దుర్గాష్టమి సందర్భంగా లేపాక్షి దుర్గమ్మ మంగళవారం దుర్గామాతగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మను దుర్గామాతగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారణం రామానందన్ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. దుర్గాష్టమి రోజున పాత లేపాక్షికి చెందిన జయరామప్ప కుటుంబసభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని గోవిదేవరపల్లిలో మంగళవారం టిడిపి, జనసేన నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రేషన్ పంపిణీ సజావుగా సాగుతుందన్నారు. రేషన్ షాపులలో అక్రమాలకు తావు ఉండదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిరివారం కిష్టప్ప, వెంకటప్ప, అనిల్‌కుమార్, సతీష్, బిజెపి నాయకులు నరసింహమూర్తి, సాలెహా, చిక్కన్న, అశ్వర్థప్ప, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి కలశం ఊరేగింపు


చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


చౌడేశ్వరి దేవికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం , చౌడేశ్వరి దేవి కలశం ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

దసరా పండుగ సందర్భంగా దేవీ నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం మేడాపురం గ్రామంలోని చౌడేశ్వరి దేవి అమ్మవారి కలశాన్ని వేద పండితులచే మంత్రోచ్చారణతో కలశాన్ని పూజించి, స్థానిక రామాలయం నుండి గ్రామంలోని పుర వీధుల గుండా మంగళ వాయిద్యాలతో, అమ్మవారి స్తోత్రం నామాల పటిస్తూ, చౌడేశ్వరి దేవి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ ఉమా నంజుండేశ్వర ఆలయం లోని (చౌడేశ్వరి దేవి ఆలయంలో) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి జలాభిషేకాలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని ఆభరణాలతో వివిధ రకాల పూల మాలలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు, ఈ సందర్భంగా దేవాంగ కుల బాంధవులు ఆలయం పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఫలపుష్ప కర్పూర, తాంబూలాదులను సమర్పించారు. పూజ అనంతరం పూజారి తీర్థప్రసాదాలను భక్తులకు, అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ సత్యసాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి సభ్యులుగా జి సురేష్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త


జి సురేష్ కుమార్

శ్రీ సత్య సాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి సభ్యులుగా జి.సురేష్ కుమార్ నియమితులైనట్లు తెలియజేశారు. ఈ మేరకు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రామచంద్ర నుండి ఎందుకు సంబంధించిన ఉత్తర్వులను అందుకున్నట్టు తెలియజేశారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ , సెక్రటరీలుగా డిఎం అండ్ హెచ్ ఓ, ఫుడ్ సేఫ్టీ అధికారి, సలహా మండలి సభ్యులుగా జిల్లా ఎస్పీ, జిల్లా పౌరసర శాఖ అధికారి, వినియోగదారుల సంఘాల నుండి ఇద్దరు సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లా వినియోగదారుల సంఘాల నుంచి పుట్టపర్తికి జి. సురేష్ కుమార్, కదిరి నుండి రామిరెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కల్తీ విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచి శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు కల్తీ లేని ఆహారం అందించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా టెస్టింగ్ సాల్ట్ విచ్చలవిడిగా అమ్ముతున్నారని దీనివల్ల ప్రజలు చిన్న పిల్లలు వివిధ రకాల జబ్బులకు లోన్ అవుతారని అందుకోసం దీనిని నివారించడానికి రానున్న సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి జిల్లా వ్యాప్తంగా టెస్టింగ్ సాల్ట్ లేకుండా చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి -ఎస్ఐ చెన్నప్ప

లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ చెన్నప్ప

గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ చెన్నప్ప సూచించారు. మంగళవారం రాత్రి మండలంలోని సి.వెంకటాపురం గ్రామాన్ని ఎస్ఐ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంగా వుండాలన్నారు. కక్షలు కార్పణ్యాలకు దూరంగా వుండాలన్నారు. ఆస్తి తగాదాల్లో పెద్ద మనుషుల ద్వారా తగాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరూ దొంగలించలేనిది చదువు ఒక్కటే..!

- పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానంలో సీఐ బి.మహానంది

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



నీట్ పరీక్షలోర్యాంకు సాధించిన కె.కార్తిక్‌ను సన్మానిస్తున్న సీఐ బి.మహానంది దృశ్యం


పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో సీఐ బి.మహానంది, పద్మశాలి ఉద్యోగ సంక్షేమ సమితి బాధ్యులు

ఎవరూ దొంగలించలేనిది చదువు ఒక్కటేనని విద్యార్థులు ఒక లక్ష్యంతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది అన్నారు. పట్టణంలోని భక్త మార్కొండేయస్వామి ఆలయం ఆవరణంలో మంగళవారం పద్మశాలి ఉద్యోగ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానం కార్యక్రమం సమితి అధ్యక్షులు తాటికొండ వెంకట్ ఆధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలీయ కులానికి చెందిన 10వ తరగతిలో 542 మార్కులు సాధించిన బంక మానస, 536 మార్కులు సాధించిన ఎస్.చిదానంద సాయి (సెపక్ తక్రా క్రీడలో జాతీయ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచాడు), 524 మార్కులు సాధించిన కె.హర్షితలతో పాటు ఇంటర్మీడియట్‌లో 969 మార్కులు సాధించడంతోపాటు నీట్ పరీక్షలో మోదటి ప్రయత్నంలోనే ర్యాంకు సాధించి కడప రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్ సాధించిన కె.కార్తీక్, 951 మార్కులు సాధించిన ఎస్.సుధీర్‌కుమార్‌లను శాలువాలుకప్పి సత్కరించి షీల్డుతోపాటు అందరికీ కలిపి 20,000 రూపాయల క్యాష్ రివార్డులు అందజేశారు. ఈక్రమంలోనే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు పొందిన రజనీకుమారిను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పద్మశాలి ఉద్యోగ సేవా సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్, శివరుద్ర, వెంకటస్వామి, శ్రీవాణి, ఎర్రిస్వామి, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఆయన సేవలు అమోఘం

గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


పదవీవిరమణ ఉద్యోగిని సన్మానిస్తున్న దృశ్యం

విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా వై.కృష్ణ చేసిన సేవలు అమోఘమని ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్ళై పేర్కొన్నారు. ఆయన పదవీవిరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక వసుధ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇఇ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయిశంకర్, ఏఈ మధుసూదన్‌రావు, రాష్ట్ర జేఏసి మాజీ చైర్మన్ చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్తు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షుడు రాంప్రసాద్, డివిజన్ కార్యదర్శి నాగేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అక్బర్, తోటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్దిని అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ


శ్రీమహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గామాత

గుంతకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీమహిషాసురమర్ధిని అలంకారంలో దుర్గామాతా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రులు మంగళవారం 9వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీమహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు పెద్దసంఖ్యలో పాల్దొని దర్శించుకున్నారు.

## నేతన్నల నివాస ప్రాంత చౌడేశ్వరి గుడిలో...ఉచిత కంటి వైద్య శిబిరం

- మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప చేతుల మీదుగా వైద్య పరీక్షలు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపి

గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నూతన నిర్మాణ దశలోని చౌడేశ్వరి ఆలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప చేతుల మీదుగా వైద్య పరీక్షలు ప్రారంభించారు. పుట్టపర్తికి చెందిన స్పేస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బొగ్గు సురేష్ నేతృత్వంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున స్థానికులు కంటి వైద్య శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు, మాజీ వార్డు మెంబర్ గంగాధర్, గోల్డ్ షాప్ రామాంజనేయులు, వట్టే నారాయణస్వామి, డివి రమణ, అంబే సత్యనారాయణ, వట్టే నాగేష్, కర్ణ సోమశేఖర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

గుడిబండ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త


ఎంపిడిఓ కేశవరెడ్డి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 19 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కేశవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202425 సంవత్సరానికి సంబంధించి మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, పింఛన్లు తదితర పనులపై గత వారం రోజులుగా క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీ వివరాల తుది నివేదికను సమర్పించేందుకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక ఏర్పాటు చేయడం జరిగిందని కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

## ధన్వంతరి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలి
### - మంత్రి సవితమ్మకు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం వినతి



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
వైద్య నారాయణుడు నాయీ బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వ హించాలని నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షే మ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. అతి త్వరలో ప్రభుత్వం నుండి జీవో వచ్చే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సుబ్రమణ్యం, అధ్యక్షులు వెంకటరంగయ్య, కార్యదర్శి శివశంకర్, గౌరవ సలహాదారులు శివప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, కోశాధికారి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్టీసీ శ్రీనివాసులు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత
### - దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ అమ్మవారు
### - అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన పరిటాల సునీత




అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజు ఒక రూపంలో భక్తులకు దర్శనమి స్తున్నారు. మంగళవారం దుర్గా దేవి అలంకారంలో ఎల్లమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులతో కలసి ఇవాళ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

## జెఎస్‌డబ్ల్యు సిల్వర్ నకిలీ ఉత్పత్తులు చేస్తే కఠిన చర్యలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
నకిలీ జెఎస్‌డబ్ల్యూ సిల్వర్ ఉత్పత్తులు తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్రతినిధులు హెచ్చరించారు. రాయలసీమలోని అనంతపురం, కడప, కర్నూల్, చిత్తూరు జిల్లాలో ఎక్కడైనా నకిలీ విక్రయాలు జరిగితే జెఎస్‌డబ్ల్యూ స్టీల్ అనుబంధ సంస్థ జెఎస్‌డబ్ల్యూ స్టీల్ కోటెడ్ 24 గంటలు నిఘా నిర్వహించి పోలీస్ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ నిఘాలో సమాచారం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించి, కడపలో జెఎస్‌డబ్ల్యూ సిల్వర్ మార్కుతో చట్ట విరుద్ధంగా గుర్తించబడిన 18 షెటర్ భాగాలను ముద్రణ కోసం ఉపయోగించే సంబంధిత అచ్చును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐపిసి సెక్షన్ల నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతలో కూడా ఈ నిఘా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## తహాశీల్దార్ సార్ తప్పును సమర్థిస్తారా...సరిదిద్దుతారా ?



కలెక్టర్ వద్ద గోడును వెళ్లబోసుకుంటున్న వృద్ధులు



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దార్, ఎస్సైలు

పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ఓబుళదేవరచెరువు మండల కేంద్రంలోని ఓడిసి రెవెన్యూ గ్రామపరిధిలోని సర్వే నంబర్ 305 ఇరిగేషన్ ల్యాండ్ చెరువు తొట్టెలో నిబంధనలకు విరుద్ధంగా ఫొజిషన్ సర్టిఫికెట్ లను 2014లో జారీ చేసి నాటి రెవెన్యూ అధికారులు చేసిన తప్పులను ప్రస్తుత తహాశీల్దార్ సరిదిద్దుతారా లేక సమర్థిస్తారా అన్న సందేహం ప్రజల్లో నెలకొంది. సమస్యను 2014లో ఓ మహిళ నాటి రెవెన్యూ అధికారులకు ఏమ్మాయచేసిందో, ఏమిమంత్రం వేసిందో మ్యాని ప్యూలెన్స్ చేసి తప్పుడు పత్రాలు సమర్పించి ఫొజిషన్ సర్టిఫికెట్ పొందినట్లు తెలుస్తోంది. ఆ లేడి అంతకు మునుపు ఆ స్థలంలో అనుభవంలో ఉన్న మరొకరి నుండి తూర్పుపడమర 12 అడుగులు, ఉత్తరదక్షిణం 18 అడుగులు మేర మాత్రమే ఉన్న స్థలాన్ని కొన్నట్లు తహాశీల్దార్‌కు సమర్పించిన పత్రాలఆధారంగా తెలిసింది. లేడీ ఉచ్చులో పడ్డ రెవెన్యూ అధికారులు అధికారులు ఇవేవి పరిగణలోకి తీసుకోకుండా, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించకుండానే, ఇరుగుపొరుగు వారిని విచారించకుండా తప్పుడు పత్రాల ఆధారంగానే 0.02 సెంట్లు స్థలాన్ని కనబరిచి ఫొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చినట్లుగా తెలిసింది. కాగా ఆమె ఇంటి పక్కన ఉన్న కుంచెపు మంగమ్మకు 2013లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇంటిని నిర్మించుకుని ఉంది. ఇంటి ముందు నడిచేందుకు కొంత మేర ఖాళీ జాగా వదులుకుంది. అయితే మంగమ్మ ఇంటి ముందు స్థలాన్ని ఎలైగా దక్కించుకోవాలన్న కుటిల బుద్ధితో పొజిషన్ సర్టిఫికెట్ పొందిన లేడీ తరచూ అనుచర వర్గంతో గొడవలకు దిగుతుండేదని తెలిసింది. అప్పట్లో గ్రామ పెద్దల సమక్షంలో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నట్లు ఆధారాలు తెలియచేస్తున్నా ఇవన్నీ పక్కనపెట్టిన ఆ మహిళ గజనీ మహమ్మద్‌లా దండయాత్ర చేసినట్లుగా దపదపాలుగా గొడవకు దిగి వృద్ధులు అనే కనికరం లేకుండా దాడి చేస్తున్నట్లు తెలిసింది. వృద్ధులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఆర్డీఓ, తహాశీల్దార్, సిఐ, ఎస్సైల దృష్టికి తీసుకువెళ్లినా ఆ లేడీ వారి మాటలను కూడా ఖాతరు చేయకుండా నాకు రెవెన్యూ వారు 0.02 సెంట్లు పట్టా ఇచ్చారు ఇదంతా నాదే అంటూ మాయా చతురతను ప్రదర్శించి అధికారులను సైతం బెంబేలెత్తిస్తోంది. వృద్ధులను బెదిరించి ఇల్లు ఖాళీ చేయించి గుమ్మం ముందు బండలు పాతి పైశాచిక ఆనదం పొందుతోంది. రెవెన్యూ అధికారులు ఆ లేడి ఉచ్చులో పడి క్షేత్రస్థా యిలో పరిశీలించకుండా నిబంధనలను అతిక్రమించి ఫొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వటం వల్లే వృద్ధులకు ఈ దుస్థితి దాపురించిందని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. చెసిన తప్పును కప్పిపుచ్చుకుంటారా లేక సమస్యను పరిష్కరిస్తారా అన్నది వారికే తెలియాలి ప్రశాంతంగా ఉన్న కాలనీ లో నిత్యం గొడవలతో మనశ్శాంతి లేకుండా ఉన్నామని, సాద్యాసాధ్యాలను పరిశీలించి మానవతా దృక్పథంతో సమస్యను పరిష్కారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అక్కడ జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే ప్రస్తుత రెవెన్యూ అధికారులను సైతం ఆ లేడీ మ్యానుప్లూయెన్స్ చేసి ఉంటుందా అన్నది సందేహంగా ఉంది. అదే జరిగింటే ఆ వృద్ధులకు అవాసనదశలో అగచాట్లు తప్పవు.

# పుస్తక ఆవిష్కరరచయిత డాక్టర్ రమేష్ నారాయణకు ప్రశంసలు
## "సాహిత్య భారతి" ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అత్మవిదానంద జగద్గురువు ఆదిశంకరాచార్య

అనంతపురము వైద్యం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
అద్వైత వేదాంత స్థాపకుడు, భారతీయ తత్వవేత్త, వేదాంతవేత్త ఆదిశంకరాచార్య జగద్గురువు అని తపోవనం చిన్మయా మిషన్ బాధ్యులు స్వామి ఆత్మ విదానంద సరస్వతి అన్నారు. హిందూమతాన్ని పునరుజ్జీవింపజేసి, అద్వైత సిద్ధాంతాలను బోధించారని చెప్పారు. ప్రముఖ రచయిత, అనువాదకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ డా.పతికి రమేష్ నారాయణ రాసిన "ఆదిశంకరాచార్య జీవితచరిత్ర" పుస్తకాన్ని మంగళవారం స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేదాలను, ఉపనిషత్తులను, బ్రహ్మసూత్రాలను ఆదిశంకరాచార్య వ్యాఖ్యానించారని తెలిపారు. అనేక స్తోత్రాలు, భక్తిరచనలు రచించారని, నాలుగు మఠాలను స్థాపించి, అద్వైత ధర్మాన్ని విస్తరింపజేశారని పేర్కొన్నారు. తన జీవితాన్ని హిందూధర్మానికి అంకితం చేసి, జగద్గురువుగా కీర్తి పొందారని, కేదార్‌నాథ్ లో సమాధి చెందారని వివరించారు. శంకరా చార్యులు, ఆది శంకరులు, శంకర భగవత్పాదులు పేర్లతో పిలుస్తారని, కేరళలోని కాలాడిలో జన్మించారన్నారు.

ఏడేళ్ల వయసులో వేదాలను అధ్యయనం చేయడంలో మునిగిపోయారని, ఎనిమిదేళ్ల వయసులోనే ఇంటిని విడిచిపెట్టి, గురువు కోసం వెతకడం ప్రారంభించారని వివరించారు. గురువు గోవింద్ భగవత్పాదులను కలిశాక, గురుకులానికి వెళ్లి విద్యాభ్యాసం చేశారన్నారు. "రెండు కాదు" అని అర్థం వచ్చే అద్వైత సిద్ధాంతాన్ని ఆయన స్థాపించారని చెప్పారు. ఈ సిద్ధాంతం ప్రకారం, బ్రహ్మం (ఆంతరిక వాస్తవికత), ఆత్మ (వ్యక్తిగత ఆత్మ) వేరు కాదని, అంతిమంగా ఒక్కటేనని బోధిస్తుందన్నారు. ఆయన బ్రహ్మ సూత్రాలు, ప్రధాన ఉపనిషత్తులు, భగవద్గీతలపై వ్యాఖ్యానాలు రాశారని చెప్పారు. ఆది శంకరులు తన కాలంలో జైనమతం, బౌద్ధమతం వంటి మతాల నుండి వచ్చిన సవాళ్లను ఎదుర్కోవడంతో పాటు, హిందూ మతాన్ని పునరుద్ధరించి, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించారని తెలిపారు. అద్వైత సిద్ధాంతాన్ని వ్యాప్తి చేయడానికి, శంకరులు భారతదేశంలోని నాలుగు మూలల్లో నాలుగు మఠాలను (శారద, ద్వారక, జగన్నాథ్, బద్రీ నాథ్) స్థాపించారని వివరించారు. ఆయన అనేక భక్తి, ధ్యాన స్తోత్రాలు, శ్లోకాలు రచించి, భక్తి ఉద్యమానికి మార్గం చూపారన్నారు. ఆది శంకరా చార్యులు తన జీవితాన్ని హిందూధర్మానికి అంకితం చేసి, ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో సమాధి చెందారని, మరణం తర్వాత, ఆయన జాడ తెలియకుండా హిమాలయాలలోకి వెళ్ళిపోయారని భక్తుల్లో నమ్మకం ఉందన్నారు. "సాహిత్య భారతి" ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కాశీ విశ్వేశ్వర ఆలయంలో : మొదటి రోడ్ లోని కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరిని ప్రముఖ రచయిత డాక్టర్ పతికి రమేష్ నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. "జగద్గురువు ఆదిశంకరాచార్యులు" పుస్తకాన్ని ఈ సందర్భంగా రమేష్ నారాయణ బహుకరించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య భారతి అధ్యక్షులు గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, ఆలయ అధికారి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆటంకం లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించాలి : డి.యం.ఎచ్ ఓ.డాక్టర్ ఈ బి దేవి



అన్ లైన్ సమావేశం ద్వారా డాక్టర్లతో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ ఓ

అనంతపురం వైద్యం సెప్టంబర్ 30 ప్రభాతవార్త
జిల్లా లోని 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు పనిచేస్తున్న రెగ్యులర్ డాక్టర్లు సర్వీస్ నిబంధనలలో మార్పులు కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూసెప్టెంబర్ 30 వ తేదీ నుండి స్ట్రయిక్ లో వెళ్ళినందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల యందు ప్రతి రోజు ప్రజలకు అందించేటువంటి వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బందులు , ఆటంకాలు కలగకుండా రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు తాత్కాలికంగా వైద్యపరిషత్ ఆసుపత్రులలో పనిచేస్తున్న 28 మంది వైద్యులు ను, అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలో పనిచేసే 26 మంది వైద్యులను ప్రభుత్వం నియమించిందని వీరిని వివిధ ప్రాథమిక వైద్య కేంద్రాలకు నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు . అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నందు పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది ని కలుపుకొని ఆసుపత్రి యందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయ పాలన పాటించి వైద్య సేవలు అందించాలని అలాగే ఇతర సమయాలలో విధులు కు కేటాయించిన సిబ్బంది విధిగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి ఆదేశించారు నిర్లక్ష్యంగా వ్యవహరించినచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు అంతేకాకుండా జిల్లాలో ఉన్న , 104 వాహనాలలో పనిచేస్తున్న సిబ్బంది అధికారుల ఆదేశాలు మేరకు ప్రాథమిక వైద్య కేంద్రం లోనే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. 108 వాహన వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు, పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు, సిబ్బంది సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని ఒక ప్రకటన లో తెలిపారు . ఎక్కడైనా వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం లేదా ఇబ్బందులు తలెత్తితే వెంటనే చర్యలు చేపట్టడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందని అలాంటి పరిస్థితులలో 08554 235603 ల్యాండ్ లైన్ నంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులకు ప్రాంతాల వారీగా కేటాయించడం జరిగిందని డి యం హెచ్ ఓ తెలిపారు. మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యందు ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.

# ప్రజాశ్రేయస్సు అభివృద్దే మా లక్ష్యం
### - టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ - శ్రీ అంబాభవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టిన గుమ్మనూరు ఈశ్వర్



.శ్రీ అంబాభవాని మాతను దర్శించుంటున్న గుమ్మనూరు ఈశ్వర్.



గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీ భావసార క్షత్రీయ సేవా సమాజ్ సభ్యులు.

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవవార్త
ప్రజాశ్రేయస్సు అభివృద్దే మా లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. దశరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా శ్రీ భావసార క్షత్రీయ అంబా భవాని సేవా సమాజ్ ఆహ్వానం మేరకు గుంతకల్లు ఎమ్మెల్యే తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మంగళవారం శ్రీ భావసార క్షత్రీయ కాలనీలో వెలసిన శ్రీ అంబాభవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. సేవా దృక్పదంతో ముందుకెళ్తే దేవుని కృఫ మనపై ఉంటుందన్నారు. శ్రీ అంబా భవాని మాత కృఫతో అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ దేవా లయ అబివృద్దికి ఎళ్ళవేళలా కృషి చేస్తామని వెల్లడించారు. అంతకు ముదు శ్రీ భావసార క్షత్రీయ అంబా భవాని సేవా సమాజ్ అద్యక్షులు ముకుం దరా వు, సభ్యులు శ్రీనివాసరావు, మంజూనాథ్‌రావు గుమ్మనూరు ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలుకుతూ ఆయ నను సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు జింకల సంజీవ కుమార్, సురేష్‌రెడ్డి, రాజేష్‌నాయక్, వడ్డే ఆనంద్, బొమ్మా మోహన్, కరూ రు శివశంకర్, కండ్లపల్లి శ్రీనివాసులు, మహమ్మద్‌రఫీ, టి.టి.రమణ్, రాజు, నిరంజన్, దేవరపల్లి దేవదాస్, వంకరా జుకాల్వ లక్ష్మినారాయణ, రంగ స్వామి, బాబావలి, భావసార క్షత్రీయులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ మాకు శ్రీరామ రక్ష..మీ అందరి పట్ల పాశుపతాస్త్రంగా పని చేస్తుంది
### - భావ వ్యక్తీకరణ చేయనీయకుండా కట్టడి చేశారు.రేపొద్దున చంద్రబాబు చనిపోయిన తర్వాత ప్రజలు గుర్తుపెట్టుకునేలా పాలన సాగించాలి.డిజిటల్ బుక్ క్యూఆర్‌కోడ్ స్కానర్ ఆవిష్కరణలో రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.



సమావేశంలో మాట్లాడు తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:
తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న డిజిటల్ బుక్ మాకు శ్రీరామరక్ష అయితే ఇప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురి చేస్తున్న ఎంఎల్ఏలు, అధికారులకు పాశుప తాస్త్రంగా పనిచేస్తుందనిరాప్తాడుమాజి ఎంఎల్ఎ,వైసిపిస మన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిఅన్నారు. మంగళవారంఅనంతపురంలోని తనక్యాంపు కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్‌కోడ్‌స్కానర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిజిటల్ బుక్ పైదేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎక్కడైతే అన్యాయం జరిగిందో బాధితుల పక్షాన పోలీసులు నిలబడలేదో అలాంటివారందరికీ వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అభయం డిజిటల్ బుక్ సోషల్ మీడియా ప్రతినిధులు, వైఎస్సార్‌సిపి కార్యకర్తలపై కేసులు పెట్టిన అక్రమ కేసులు, తెలుగుదేశంపార్టీఅధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఆక్రమణలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు, మానభంగాలుతదితర విషయాల్లో అన్యాయానికి గురైన వారికి ఈ ప్రభుత్వం న్యాయం చేయలేని పరిస్థితుల్లో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం చేస్తాం. అక్రమంగా కేసులు, రౌడీషీట్లు బనా యించినఅధికారులపైనాచర్యలు తీసుకోవడంజ రుగుతుంది. కబ్జాలు, ఆక్రమణలు, దోపిడీలు చేసిన వారిపైనా చర్యలుఉంటా యి. ఇందు లోఏఒక్కరికీమినహాయింపు ఉండదు. ఇదే డిజిటల్ బుక్ సారాంశం,జిల్లాలో నాపైన, నా సహచర సమన్వయకర్తలు, ముఖ్యనాయ కులు, కార్యకర్తలు, సోషల్ మీడియాకార్యకర్తలపై అక్రమంగా వేలాదికేసులు బనాయించారు. రాష్ట్రంలో లక్ష సంఘటనలుజరిగాయి. భావ వ్యక్తీకరణ చేయనీయకుండా కట్టడి చేశారు. దేశంలో ఏ గ్రామానికైనా వెళ్లే స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించింది. అలాంటి స్వేచ్ఛను ప్రభుత్వం హరించిందిపోలీసులు అధికార పార్టీకి తొత్తులుగావ్యవహరిస్తున్నారు.

డిజిటల్ బుక్ మాకు శ్రీరామరక్ష,మీ అందరి పట్ల పాశుపతాస్త్రంగా పని చేస్తుంది. మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశా రు. కేవలం ముద్దాయిలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే ఆరెస్ట్ చేశారు. ఆముద్దాయిలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వారితో బలవంతంగా సంతకాలు పెట్టించారని బాధితులు జడ్జిల ఎదుటే వాపోయారు. కేవలం వైఎస్సార్ సిపిని దెబ్బతీయాలనే లక్ష్యంతో జగన్‌కుఅత్యం తసన్నిహితుడైనా మిథున్‌రె డ్డిపై చర్యలు తీసు కుంటే వైఎస్సార్‌సిపి వర్గాలన్నీ కుంగిపోతాయనే ఉద్దేశం తో చేసిన కుట్రలో భాగమేఅరెస్ట్. చంద్రబాబుఅధికారంలోకివచ్చిన తొలినాళ్లలోనే జగనన్న కాలనీల్లో జరుగుతున్నఇళ్లనిర్మాణాలపైవిచారణకు విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఇప్పటిదాకా వారుఏమితేల్చారు. నిర్మాణాలు చూస్తే ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేయడం చంద్రబాబుకు ఇష్టం లేదు. అవిపూర్తయితేవైఎస్సార్‌సిపికి మంచిపేరు వస్తుం దనే దురుద్దేశం తోనేవాటిని ఆపేందుకువందసాకులు వెతుక్కున్నారు. చివరకు పేదల నుంచి ఇంటికి 10-20 వేలు రూపాయలు వసూళ్లు చేసే కార్యక్రమానికి మీ ఎంఎల్‌ఏలను దేవర దున్నపోతుల్లా వదిలారు. పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ముందు ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని చెప్పారు. ఒక్క ఇంటికైనా ఇచ్చారా, మార్చి 31లోపు పూర్తి చేసేందుకు ఆర్నెళ్ల సమయ ఉంది. మీ ఎంఎల్ఎలకు చేతనైతే లక్షా 80 వేలకు ఇళ్లు నిర్మించ మనిచెప్పండి.అనంతపురం రూరల్ మండలంలో ఇళ్ల నిర్మాణాలు జరగకుండా ఆపింది పరిటాల సునీత. ఇప్పటికీ నిర్మాణ సంస్థలు, మేస్త్రీలుసిద్ధంగా ఉన్నారు. అయినాఒప్పుకోవడం లేదు. ఒక్కో ఇంటిపై ఆ ఎమ్మెల్యే అనంతపురంకు పది వేలు, ఈ ఎమ్మెల్యే రాప్తాడుకు పది వేలు ఇవ్వాలంట. మీ నాయన గంటా.మీజేజినాయనముడులు ఏమైనా ఇచ్చారా, ఇదే పద్ధతిరాష్ట్రమంతాఉంది.సంబంధితఅధికారులకూ వేలాదిమంది పేదల ఉసురు తగులుతుంది. మీ అందరి పేర్లూ డిజిటల్ డైరీలో రాసుకుంటాం. మీ అంద రిపై ఖచ్చితంగాచర్యలుంటాయి చంద్రబాబు వయసు కు తగ్గట్టువ్య వహరించాలి. అమరావతిలో కేవలం నాలుగు కంపెనీలకే వేల కోట్లు పనులు అప్పగించి వారినుంచికమీషన్లు దండుకుం టున్నారు. అవిచా లక రాష్ట్ర వ్యాప్తంగా మట్టి, ఇసుక, చివరకు ఇళ్ల నిర్మాణాల నుంచి కూడా మీకు డబ్బులుకావాలా, ఇంత దోచుకుంటున్న నీకు మెడికల్ కళాశాలల నిర్మాణాలకు 5 వేలకోట్లుఖర్చుచేసేందుకు మనసులు రాలేదా? జగనన్న పెద్ద మనసుతో పేదలకు ఉచిత వైద్యంతో పాటు పేద పిల్లలకువైద్య విద్యఅం దించాలనే ఉద్దేశంతో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారు. అలాంటి వాటిని ప్రైవేట్‌పరం చేస్తారా.దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకున్న తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలూ అమలు చేశాయి. రేపొద్దున చంద్రబాబు చనిపోయిన తర్వాత ప్రజలుగుర్తుపెట్టుకునేలా పాలన సాగించాలి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయిన తర్వాత దేవుడయ్యాడు. జగన్ మోహన్‌రెడ్డి దార్శనికత, పెద్దలను గౌరవించే విధానం ప్రజలకు అర్థమవుతోంది. చాలామందికి కమ్ము కున పచ్చపొరలు తొలిగిపోయి వాస్తవాలు తెలుస్తున్నాయి. పవన్‌కళ్యాణ్,నీ తల్లిని అవమానించిన వారి పంచన చేరి ఈరోజు డెప్యూటీ సీఎం పదవి తెచ్చుకున్నావు. మీ అన్నను అవమానిస్తే నోరు ఎత్తకుండాఉన్నావు.వెన్నముక లేని పవన్‌కళ్యాణ్, నాగబాబు కేవలం పదవులేప్రామాణికంగా చేస్తున్న రాజకీయాలను సభ్యసమాజంగుర్తి స్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భానుమతి, లాయర్ నాగిరెడ్డి జడ్పిటిసి చంద్రకుమార్, మండల కన్వీనర్లు పవన్ కుమార్, గోవింద్ రెడ్డి, బాల పోతున్న, వైస్ ఎంపీపీలు చియ్యేడు కృష్ణారెడ్డి, రామాంజనే యులు, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరుగంటి నారాయణరెడ్డి, సుధీర్ రెడ్డి,నాగరాజు, లింగారెడ్డి, చేనేత విభాగ అధ్యక్షులు బాలకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆలమూరు ఓబులేసు, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, రాచనపల్లి సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, వైఎస్‌ఆర్సిపి నాయకులు భాను కోట శివ, నబి రసూల్, ఎస్సీ సెల్, నాయకుడు రామాంజనేయులు, సునీల్ దత్త రెడ్డి, చిరంజీవి, పలమాసిరాజు, కృష్ణమూర్తి, ఈశ్వరయ్య, అధిక సంఖ్యలో వైఎస్‌ఆర్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార డిఫెన్స్ మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న డిఫెన్స్ మద్యంతో ఎక్సైజ్ శాఖ సీఐ మరియు సిబ్బంది

అనంతపురం వైద్యం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
అనధికారికంగా నిలువచేసిన డిఫెన్స్ మధ్యాన్ని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు దసరా పండగ దృష్ట్యా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పి. నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి రామమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డిఫెన్స్ మద్యం రవాణా మరియు అమ్మకాల పై నిఘా ఉంచామని ఎస్.ఐ.లు జాకీర్ హుస్సేన్, జయ నరసింహ , కృష్ణారెడ్డి లు సిబ్బంది సహాయంతో అనం తపురము ధర్మవరం రోడ్ లో ఉన్న శివకోటి ఆలయం వద్ద ఒక ఆర్.టి. సి. డ్రైవర్ ఇద్దరు వ్యక్తులు బెంగళూరు నుండి అనంతపురము కు వివిధ బ్రాండ్ల 60 డిఫెన్స్ మద్యం బాటిళ్లు తరలించి టౌన్ నందు అమ్ముడానికి తీసుకెళ్తుండగా ఆర్.టి. సి. డ్రైవర్ అయిన పి.ఓబుల్ నారాయణ రెడ్డిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు, అరెస్టు చేసే సమయంలో సాకే పవన్ కుమార్ , వడ్డే శ్రీనివాసులు అనే ఇద్దరు వ్యక్తులు పారిపోయారని గతంలో డిఫెన్స్ మద్యం కేసుల్లో వారిని ముద్దాయిలుగా గుర్తించామని త్వరలో నిందుతులను అరెస్టు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది రమేష్, ఎర్రిస్వామి, నరసింహ నాయక్ పాల్గొన్నారు.రాబోవు పండగల సందర్భంగా ఎవరైనా అనధికారికంగా మద్యం అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా మరియు నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకోనబడునని హెచ్చరించారు.

## మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదనే మేనమామ కొడుకుపై దాడి చేసిన మేనత్త కొడుకు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన కేశన్నపై స్వయాన అతని మేనత్త కొడుకైన సుబ్బారావు మంగళవారం స్థానిక పాతవూరులో కొడవలితో దాడి చేశాడు ఎడమ చేతికి రక్తగాయం కావడంతో కేశన్న స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రతీరోజు తాగడానికి డబ్బు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే భౌతికంగా దాడి చేయడం సుబ్బారావుకు పరిపాటిగా మారినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఆదివారం సాయంత్రం కూడా మద్యం కోసం డబ్బు డిమాండ్ చేశాడు ఇవ్వకపోవడంతో కొడవలితో దాడి చేశాడని... కేశన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేవలం ఇద్దరు సమీప బంధువుల మధ్య జరిగిన ఘటనేనని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు .

## జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ చే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరిస్తున్న జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్. చిత్రంలో ఎమ్మెల్యేలు బి నాగేంద్ర, నారా భరత్ రెడ్డి లు ఉన్నారు

బళ్లారి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ సోమవారం నాడు జిల్లా నూతన పరిపాలన భవనంలో ఏర్పరిచిన జన స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ సమస్యలు విన్నవించుకునేందుకు వందలాది సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి ఒక్కొక్కటిగా పరిశీలించి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి పరిష్కారం చూపగా మరికొన్నింటికి నిర్ణీత గడువును ప్రకటించి ఆ సమయంలోగా పరిష్కరించి అర్జీదారు లకు న్యాయం చేయాలని సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జారీలోకి తెచ్చిన జన స్పందన కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని దీని ద్వారా ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చునని కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ చెప్పారు. సోమవారం నాడు జరిగిన జన స్పందనలో 114 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించిన మంత్రి ఎక్కువ శాతం అర్జీలను అక్కడికక్కడే పరిశీలించి పరిష్కారం చూపారు. దీంతో పలువురు బాధితులు మంత్రికి ధన్యవాదాలు తెలపడం కనిపించింది. ప్రజల ఫిర్యాదులను సావధానంగా విన్న మంత్రి వె ను వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు . జిల్లాలోని తాలూకాల నుండి వచ్చిన ప్రజలు తమ తమ శాఖల కౌంటర్లలో దరఖాస్తులను సమర్పించగా, మరికొందరు నేరుగా ఇన్‌చార్జ్ మంత్రి మరియు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులను సమర్పించారు. మంత్రి స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కూడా అక్కడికక్కడే హాజరై దీని గురించి సమాచారం పొందారు. ప్రజా సంప్రదింపుల ద్వారా, ప్రజల ఫిర్యాదులను వినడమే కాకుండా, వీలైనంత త్వరగా ఉపశమనం అందించడానికి చర్యలు తీసుకున్నారు, తద్వారా పౌరులలో విశ్వాసం ఏర్పడింది. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను ఐపిజిఆర్ఎస్ సాఫ్ట్ వేర్ లో నమోదు చేస్తారు. దరఖాస్తుదారులను మొబైల్ ఫోన్‌ల ద్వారా సంప్రదించి ఫిర్యాదులకు సంబంధించి పరిష్కార సమాచారాన్ని అందిస్తారు. వివిధ విభాగాలకు 16 కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి: ప్రజల నుండి ఫిర్యాదులను సమర్పించడానికి జిల్లా యంత్రాంగం మొత్తం 16 కౌంటర్లను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ శాఖల వారీగా ఫిర్యాదులను స్వీకరిం చడానికి సిబ్బందిని నియమించారు. భూమి రికార్డులు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ, ఆరోగ్యం, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ, ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, జెస్ కామ్ విద్యుత్ శాఖ మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, జిల్లా పట్టణాభివృద్ధి సెల్, రవాణా శాఖ, కార్మిక శాఖ, ప్రజా విద్యా శాఖ, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ, కన్నడ మరియు సంస్కృతి శాఖ, పట్టు శాఖ, మురికివాడ అభివృద్ధి బోర్డు మరియు వివిధ విభాగా లు కౌంటర్లను తెరిచి ప్రజల నుండి దరఖాస్తులు మరియు ఫిర్యాదులను స్వీకరించి, వాటిని కంప్యూటర్‌లో నమోదు చేసి, దరఖాస్తు దారులకు రసీదును ఇచ్చారు. జనతా దర్శన్‌లో వివిధ తాలూకాల నుండి వచ్చిన ప్రజలు ఆయా శాఖల కౌంటర్లకు వెళ్లి తమ ఫిర్యాదులను సమర్పి ంచారు.

ఈ సందర్భంగా, బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి. నాగేంద్ర, బళ్లారి నగర ఎమ్మెల్యే నర భరత్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముల్లంగి నందీష్, డిప్యూటీ మేయర్ డి. సుకుమ్, జిల్లా హామీ పథకాల అమలు అథారిటీ చైర్మన్ కె.ఇ. చిదానందప్ప, బళ్లారి జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వర్తికా కటియార్, డిప్యూటీ కమిషనర్ నాగేంద్ర ప్రసాద్.కె., జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి వి.జె., జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ హారిస్ సుమైర్, అసిస్టెంట్ కమిషనర్ పి. ప్రమోద్, వివిధ జిల్లా స్థాయి శాఖల అధికారులు, కార్పొరేషన్ అధ్యక్షుడు, ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## జన స్పందనలో విషాదం.... గుండెపోటుతో డ్యూటీలో ఉన్న ఏఎస్ఐ మృతి



జన స్పందన కార్యక్రమానికి బందోబస్తుకి వచ్చిన ఏఎస్ఐ శ్రీనివాస రావు

బళ్లారి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): బళ్లారిలో జరిగిన జన స్పందన కార్యక్రమంలో బందోబస్తు కై డ్యూటీలో ఉన్న ఏపీఎంసీ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాసరావు (52) గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన సోమవారం నాడు జరిగింది. జనస్పందన కార్యక్రమానికి జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ తో పాటు ఎమ్మెల్యేలు బి నాగేంద్ర, నారా భరత్ రెడ్డిలు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న సందర్భంలో సమీపం లోనే బందోబస్తు డ్యూటీ చేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసరావు ఉన్నపలంగా కుప్పకూలిపోయాడు. ఇది గమనించి నాకు కొందరు పోలీసు సిబ్బంది అతడిని హుటాహుటిగా వాహనంలో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. లో బీపీ కారణంగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో జిల్లా పోలీస్ శాఖతో పాటు జన స్పందన కార్యక్రమం విషాదంతో నిండిపోయింది. శ్రీనివాసరావు మృతి జీర్ణించుకోలేకపోతున్నామని జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యేలు నాగేంద్ర, భరత్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా శోభారాణి లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు.

04ATP30_04ATP30.qxd 30-09-2025 PM 10:40 Page 1



# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందించిన అనంత

## - ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

నగరంలోని 50వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ శేఖర్‌బాబు, మాజీ కార్పోరేటర్ గురు బిందు ప్రియ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారి శుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. తొలుత నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందంర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలనుల అందజేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో డివిజన్ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, ఇతర సిబ్బందికి దసర పండుగ సం దర్భంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త లు శేఖర్‌బాబు దంప తులు, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నగరాధ్యక్షులు చింత సోమశేకర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, వైసిపి నేతలు ఎద్దుల అమర్‌నా థ్‌రెడ్డి, రాధకృష్ణ, జానీ, ఆసీఫ్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



దేవాలయంలో ఆశీస్సులు అందుకుంటున్న అనంత

# స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించాలి !

## - అక్టోబర్ 4న జరిగే సదస్సుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి రావాలి!

## - సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ రామకృష్ణ !

రాప్తాడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

జనగణనలో కుల గణన చేపట్టాలి బీసీ కులాల జనాభా ప్రాతిపదికన తెలంగాణ మాదిరిగా స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ కులాల జనాభా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని అక్టోబర్ 4వ తేదీన రాయల్ ఫంక్షనల్‌లో జరిగే సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా ఐదు నుండి 15 మధ్యలో ఉన్న అగ్రకులాల నాయకులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు, కానీ 50 నుంచి 70 శాతం మధ్యలో ఉన్న బీసీ కులాల నాయకులు చిన్నచిన్న పోస్టులకు అగ్రకులాల వారిని అడుక్కున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశం పైన అక్టోబర్ 4వ తేదీన అనంతపురం నగరంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు రాప్తాడు నియోజకవర్గ నుంచి అధిక సంఖ్యలోసిపిఐ కార్యకర్తలు. రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల వైస్ ఎంపీపీ, వైస్సార్సీపీ.బీసీ సెల్. రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు బోయ రామాంజనేయులు, వైసీపీ సీనియర్ నాయకులు జయ న్న, సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, నియోజకవర్గం సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, రాప్తాడు మండల కార్యదర్శి ఆర్. రవీందర్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి బండారి శివ, సీనియర్ నాయకులు జి.శ్రీకాంత్, అనంతపురం రూరల్ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్, రాప్తా డు మండల సహాయ కార్యదర్శి చలపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ రామకృష్ణ

# నీ దారి నీదే..నా దారి నాదే..!

## ః ఎవరు ప్రతిపక్షం..ఏదీ ప్రజాపక్షం.

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 30, ప్రభాతవార్తః

మండల స్థాయిలో సాధారణంగా అధికార పార్టీలో నాయకుల మధ్య ఆదిపత్య పోరు ఎక్కువగా ఉంటుంది. సంపాదనకో, పరపతి పెంచుకోవడానికో అధికార పార్టీ నాయకుల మధ్య పొరపచ్చాలు ఉండటం సహజమే. అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీ నాయకులు కలసికట్టుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ తాము ప్రజా పక్షమని చాటుతూ కోల్పోయిన అధికారాన్ని చేజిక్కించుకునే ప్రయత్నం చేయాలి. ఇందులో భాగంగా తమ మధ్యనున్న మనస్పర్థలను, చిన్న చిన్న అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి ప్రజాభిమానాన్ని చూరగొనాలి. కానీ యాడికి మండలంలో ప్రతిపక్షం ఎవరో..ప్రజాపక్షం ఎవరో అనే సందిగ్ధత కొనసాగుతోంది. మండలంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై ప్రధాన ప్రతిపక్షం వైకాపా కంటే వామపక్ష పార్టీల నాయకులే ఎక్కువగా పోరాడుతున్నట్లు కనిపిస్తోంది. యాడికి మండలంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వైకాపా నాయకులు ఉన్నప్పటికీ మండల స్థాయిలో పోరాట పటిమ చూపుతున్న వారు ఆ పార్టీ కార్యకర్తలకే కాదు సామాన్య ప్రజలకు కూడా కనిపించడం లేదు. కనీసం ప్రజా సమస్యలపై వినతి పత్రమిచ్చే దిక్కు కూడా లేదు. నీ దారి నీదే..నా దారి నాదే అనే విధంగా మండల నాయకులు వ్యవహరిస్తుండటంతో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే పాత్రను సీపీఐ వంటి వామ పక్ష పార్టీల నాయకులే పోషిస్తున్నారు. మండల పరిధిలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రజా ధనాన్ని, ప్రభుత్వ ధనాన్ని దోచుకొని దాచుకుంటున్నా ప్రధాన ప్రతిపక్షం ప్రశ్నించే పరిస్థితి కూడా లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లోని అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశాన్ని స్వయంగా వారే కోల్పోతున్నట్లు చర్చ సాగుతోంది. వారపు సంత పేరుతో గొర్రెల పెంపకం దారులను పీడించుకు తింటున్నా..ఉపాధి హామీలో బినామీల సునామీ సృష్టించి రూ. లక్షలు దోచుకు తింటున్నా..బెల్టు దుకాణాలతో గ్రామాల్లో అశాంతిని కలిగిస్తున్నా..చెరువు మట్టితో రూ.కోట్లు కొల్లగొడుతున్నా..బోగస్ చేనేత సహకార సంఘాలతో అసలైన కార్మికుల కడుపు కొడుతూ మరోసారి అక్రమ సంపాదనకు తెరతీసినా, పంచాయతీ పాలన గాడితప్పినా బాధితుల తరపున ఆందోళన రాగం వినిపించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు మూగబోవడం విశేషం. పార్టీకి ఊపిరిపోసి బతికించిన ఓ నాయకుడు తనకు ప్రత్యేక గుర్తింపు లేదని, తన స్థాయి నియోజకవర్గ స్థాయి అని భావించి మండల స్థాయి ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనక పోవడం, మండల స్థాయి పదవి, హోదా ఉన్నప్పటికీ పంచాయతీ పాలనను గాడినపెట్టకుండా బంధుప్రీతికి ప్రాధాన్య తనిస్తున్నాడనే విమర్శలు ఎదుర్కోవడం విశేషం. సుదీర్ఘ రాజకీయ అనుభవ మున్న మరో నాయకుడు నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ప్పటికీ మరో పార్టీ నుంచి ఇక్కడికి వచ్చాననే ఆత్మన్యూనతో, తన కంటే ముందే బలపడిన నాయకుడి తీరు నచ్చకనో పార్టీ బలోపేతంలో గాని, ప్రజా సమస్యలపై గళం వినిపించడంలో గానీ చొరవ చూపలేకపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమ పేర్లు మారు మోగించుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన మరో ఇద్దరు నాయకులు తమ గ్రామాలకే పరిమితమవడం, అప్పుడప్పుడు పార్టీ కార్యక్రమాలకు హాజరవడం మినహా మండల స్థాయి అధికార పార్టీ నాయకుల తీరును ప్రజలకు వివరించే ప్రయత్నమే చేయడం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాము ఎంత పోరాడినా, నిధులు వెచ్చించినా అధికారం రాగానే తమను కరివేపాకులా తీసి పారేస్తారని, పది ఓట్లు చేతిలో లేకపోయినా మాటలు చెప్పేవారికే ప్రాధాన్యత ఇస్తారనే నిరాశలో ఓ ఉప సర్పంచి, కొందరు సర్పంచులు ఉండటంతో పార్టీపై ప్రభావం పడనుంది. మండల, గ్రామ స్థాయి నాయకుల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి ఆ పార్టీ కన్వీనరు పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నా ఆ నాయకులు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విమర్శలు లేకపోలేదు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించినా తాడిపత్రి నియోజకవర్గంలోని 85 పంచాయతీలకు గానూ 29 పంచాయతీలను తెదేపా కైవసం చేసుకుంది. ప్రస్తుతం తెదేపాపై ప్రభుత్వ వ్యతిరేకత, మండల స్థాయి నాయకత్వంపై అవినీతి మరకలు వెరసి పంచాయతీ ఎన్నికల్లో వైకాపా ఏ మేరకు లబ్ధిపొందుతుందోనని ఆ పార్టీ కార్యకర్తల్లోనూ, ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది.




# పండుగ పూట పస్తులేనా..?

## - గత రెండు నెలలుగా జీతాలు లేవు - ఇది సమగ్రశిక్ష పరిధిలోని ఉద్యోగుల పరిస్థితి

## - తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఇచ్చేది అరకొర జీతం.. అది కూడా గత రెండు నెలలుగా చెల్లించడం లేదు. దీంతో ఉద్యోగులు పండుగ (దసరా) పూట కూడా పస్తులు ఉండాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు పరిధిలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, మెసెంజర్, మండల్ లెవెల్ అకౌంటెంట్, సిఆర్పిలు, పార్ట్ టైం ఇన్స్పెక్టర్లు, ఐఈఆర్పిలు, ఫిజియోథెరపిస్టులు, సైట్ ఇంజనీర్లు, ఆయాలు, డిపిఓ సిబ్బంది, కేజీబీవీ టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది ఇలా దాదాపు 3వేలు మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్, పార్ట్ టైం పేరుతో అనేక సంవత్సరాలుగా విద్యాశాఖలో కీలకంగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులకు రూ.14 వేలు నుండి రూ.34 వేలు వరకు జీతాలు చెల్లిస్తున్నారు. అయితే ఆగస్టు, సెప్టెంబర్ రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదు. ఈ ఉద్యోగులు అందరికీ ప్రతి నెల జీతాలు వస్తే గాని కుటుంబ పోషణ జరగడం చాలా కష్టం. అలాంటి ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదు. దీంతో ఇంటి బాడుగ, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక, కనీసం ఇంటి నిత్యవసరాలు కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. ఇక పిల్లలకు ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోతే కనీసం హాస్పిటల్స్‌కు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు.

కనీసం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కూడా అందక కాంట్రాక్ట్, ఔట్సోర్సి ంగ్ కుటుంబాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అ ంతేకాకుండా హిందువులకు అతి ముఖ్యమైన పండగ ( దసరా) కు అయినా జీతాలు వస్తాయని చాలా ఆశగా ఎదురు చూశారు. కానీ నేటికీ జీతాలు చెల్లించకపోవడంతో ఆ ఆశ కూడా నిరాశ అయింది. అంతేకాకుండా మహిళా ఉద్యోగులు పండగ రోజు కూడా మా కుటుంబాలు పస్తులేనానని ఉన్నతాధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి తమకు వెంటనే జీతాలు చెల్లించాలని ఉద్యోగులు కో రుతు న్నారు. అయితే ఉన్నతాధికా రులు దీనిపైన ఏ విధంగా స్పంది స్తారన్నది వేచి చూడాల్సిందే.

**ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం : సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ కె.విజయ్ :** ప్రభుత్వాలు మారిన కాంట్రాక్ట్, ఔ ట్సోర్సి ంగ్ ఉద్యో గుల పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదు. జీతాల కోసం సంబంధిత రాష్ట్ర ఉన్నతాధికారులను, రాష్ట్ర ఫైనాన్స్ కంట్రోలర్‌ను కలిశాము. పండుగ లోపు రెండు నెల్ల జీతాలు చెల్లిస్తా మని హామీ ఇచ్చారు. కానీ నేటికీ జీతాలు చెల్లిం చలేదు. పండగ పూట మహిళా ఉద్యోగులను పస్తులు పెడుతున్నారు. మహి ళా ఉద్యోగులను బాధ పెట్టడం మంచిది కాదు. విద్యా శాఖ మంత్రి తక్షణమే జోక్యం చేసుకొని రెండు నెలల బకాయి వేతనాలకు బడ్జెట్ విడుదల చేయాలి. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో చేపడుతాం.

**జీతాలు రాలేదన్న మాట వాస్తవమే : సమగ్రశిక్ష ఏపీసీ శైలజ :** సమగ్రశిక్ష పరిధిలోని అన్ని విభాగాల ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు రాలేదు అన్న మాట వాస్తవమే. జీతాలుకు సంబంధించి బడ్జెట్ ప్రభుత్వం నుండి రాష్ట్ర సమగ్రశిక్షకు వచ్చింది. అక్కడనుండి జిల్లాకు కూడా అలాట్ అయింది. అకౌంట్లోకి బడ్జెట్ రాలేదు. ఒకటి, రెండు రోజుల్లో అకౌంట్లోకి బడ్జెట్ వస్తుంది. జీతాలు బిల్లులు కూడా రెడీగా ఉన్నాయి. బడ్జెట్ వచ్చిన వెంటనే జీతాలు మంజూరు చేస్తాం.




అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు కార్యాలయం

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

అనంతపురం సెప్టెంబరు 30 ప్రభాతవార్త

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సతీమణి శ్రీలక్ష్మితో పాటు సన్నిహితులతో మంగళవారం బ్రేక్ దర్శనంలో దర్శించ ుకుని వేదపండితుల ఆశీర్వాదం పొందారు. అనం తరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహనసేవలో పాల్గొని, సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న స్వామి దర్శించుకుని వాహన సేవ పూర్తి అయ్యేం తవరకు అక్కడే గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో కలియుగదైవం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం తమ అదృష్టమని, రాష్ట్ర ప్రజలపై స్వామివారి ఆశిస్సులు వుండాలని ఆయన ఆకాంక్షించారు.



తిరుమల శ్రీవారి దర్శనంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో దళితులు వైద్య విద్యకు దూరం

## - వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు విమర్శ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ర్రభుత్వం మెడికల్ కళాశాలలు పిపిపి విధానంలో ప్రైవేట్ పరం చేస్తూ తీసుకున్న నిర్ణయం దళిత విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్య పరిస్థితి ఏర్పడిందని వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు వైద్య విద్యతోపాటు మెరుగైన వైద్యం అందించాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను వైసిపి హయాంలో తీసుకొచ్చారన్నారు. ఇందులో కొన్ని కళాశాలలు నిర్మాణం కూడా పూర్తి అయి, తరగతులు ప్రారంభించే స్థితికి చేరాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి నిర్మాణాలను కొనసాగి ంచకుండా పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే నిర్ణయం తీసుకో వడం సిగ్గుచేటు అన్నారు.

చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేయడమే లక్ష్యంగా పరిపాలన చేస్తాడన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే దళితుల ఆధ్వ ర్యంలో ఉద్యమిస్తామని ఆ యన హెచ్చరిం చారు. కార్య క్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మే యర్ వాసంతి సాహిత్య, పా ర్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివా సరెడ్డి, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ నాయకులు పెన్నోబిలేసు, ఎగ్గుల శ్రీనివాసులు, చామలూరు రాజ గోపాల్, మిద్దె కుళ్లాయప్ప, సాకే శంకర్, వైసిపి నగర అధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, శ్రీని వాసనాయక్, చంద్రశేఖర్ యాదవ్, శ్రీదేవి, ఎద్దుల అమర్ నాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ నగరాధ్యక్షులు పసలూరు ఓబులేసు, కార్పోరేటర్ కమల్ భూషణ్ తోపాటు పలువురు ఎస్సీ సెల్ నేతలు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి శ్రేణులు

# వైసీపీ బెదిరింపు దోరణి రాజకీయాలు మానుకోవాలి


## - డిజిటిల్ బుక్కుల పేరుతో అధికారుల్ని బెదిరిస్తారా..? - మెడికల్ కళాశాలలపై దుష్ప్రచారం ఆపరా..?

## పరిటాల సునీత ఆగ్రహం - వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

## - మొత్తం 23మందికి రూ.28.06లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

రామగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అధికారం ఉన్న ఐదేళ్ల బెదిరింపులు, దౌర్జన్యాలతో పాలన సాగించిన వైసీపీ.. ఇంకా ఆ దోరణి మానలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ఆమె రామగిరి మండలం వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 23మంది లబ్దిదారులకు 28లక్షల 06వేల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్యనా యకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల్ని మరింత విస్తృతం చేస్తున్నారన్నారు. కానీ దీనిపై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి సైతం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా ఆదుకుంటు న్నారన్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ మోడల్లో నిర్మాణాలు చేపడితే ప్రైవేటు పరం అం టూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులకు పీపీపీకి ప్రైవేటు కు తేడా గురించి అర్థమయ్యేలా ఎన్నిసార్లు చెప్పినా అర్థం కానట్టు నటిస్తున్నా రన్నారు. పైగా డిజిటల్ బుక్కుల పేరుతో అధికారులను, పోలీసుల్ని బెదిరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఇలాగే వ్యవహరిస్తే.. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


# నివేదికలు పంపాం..నిక్కచ్చిగా అమలు చేస్తాం

## ః జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ వివరణ ః చేనేత విద్యుత్తు రాయితీపై 'వార్త' ప్రభావం

**వార్త ప్రభావం**

తాడిపత్రి, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః

జిల్లాలోని చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి సంబంధించి చేనేత జౌళిశాఖ కమిషనర్‌కు నివేదిక పంపినట్లు, ఆదేశాలు రాగానే నిక్కచ్చిగా అమలు చేస్తామని జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ వరప్రసాద్ మంగళవారం తెలిపారు. 'వార్త' జాతీయ తెలుగు దిన పత్రికలో మంగళవారం 'చేయూత కరవవుతున్న చేనేత' అనే శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో సంబంధిత అధికారులు స్పందించారు. జిల్లా వ్యాప్తంగా 5,621 మంది చేనేత కార్మికులు 200 యూనిట్లు, 91 మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు పథకానికి అర్హులుగా గుర్తించి నివేదిక పంపినట్లు ఏడీ వివరించారు. తమ నుంచి చేనేత జౌళి శాఖ కమిషనర్‌కు, కమిషనర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడిన తక్షణం తాము గుర్తించిన చేనేతలందరికీ ఉచిత విద్యుత్తు పథకం వర్తింప చేస్తామని ఏడీ పేర్కొన్నారు. 'వార్త' పత్రికలో వచ్చిన కథనానికి ఏడీ తమ స్పందనను డీపీఆర్వో కార్యాలయం ద్వారా 'ప్రభాతవార్త' ప్రతినిధికి పంపారు.



వివరణ ప్రకటన

తేది: 30.09.2025 న వార్త దినపత్రిక నందు 'చేయూత కరవవుతున్న చేనేత' శీర్షికన ప్రచురించబడిన ప్రతికూల వార్త కు సంబంధించి తెలియపరచడం ఏమనగా జిల్లాలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుకు సంబంధించి (5621) మంది చేనేత కార్మికుల జాబితాను మరియు మరమగ్గాల వారికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు సంబంధించి (91) మంది మరమగ్గాల యూనిట్ల జాబితాను శ్రీయుత కమీషనర్, చేనేత మరియు జౌళి శాఖ, ఆంధ్ర ప్రదేశ్,మంగళగిరి వారికి ప్రతిపాదనలను పంపించడమైనది. అదేవిధముగా కమీషనర్ వారి కార్యాలయము నుండి ఉచిత విద్యుత్ అమలు కొరకు ప్రభుత్వానికి నివేదికలు పంపడమైనది. ప్రభుత్వము నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే మన జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఉచిత విద్యుత్ పథకము అమలు చేయబడును.

జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి.

చేనేత జౌళి శాఖ అధికారుల వివరణ సారాంశం

# వాల్మీకి సర్కిల్ సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో ఎన్నికల సమయంలో వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు రూ .50 లక్షల సొంత నిధులతో నిర్మాణం చేపడుతున్న వాల్మీకి సర్కిల్ సుందరీకరణ అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్ అనుంపల్లి వెంకటేషులను అడిగి నిర్మాణ పనుల గూర్చి తెలుసుకున్నారు. అంతేకాకుండా వాల్మీకి సర్కిల్లో ఏర్పాటు చేసిన హైమాస్ విద్యుత్ దీపాలను , డివైడర్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ వాల్మీకిల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్డిటి సంస్థ యధావిధిగా కొనసాగేలా చూస్తామని తెలియజే శారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



వాల్మీకి సర్కిల్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

# సింగిల్ విండో అధ్యక్షుడు కేశన్న పై హత్యయత్నం

## పాత కక్షలే కారణమంటున్న సమీప బందువులు

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం గ్రామా నికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సింగిల్ విండో అధ్య క్షులు కేశన్న పై మంగళవారం సమీప బందువు హత్య యత్నం చేశా రు.స్థానికులు పోలీసులు అందించిన వివరాలు. ఇలా ఉన్నా యి.సింగిల్ విండో అధ్యక్షు లు కేశన్న రాజకీయాలతోపాటు రియ ల్ ఎస్టేట్ కూడ నిర్వహి ంచేవా రు.వారి సమీప బందువు (మేన మామకొడుకు) సుబ్బరావు కి వారి మధ్య స్థలాలకు సంబం దించిన తగా దాలు ఉన్నాయని పలు అనుమానాలు ఉన్నట్లు సమాచారం. మంగళవారం సాయింత్రం అనంతపురంలోని నీలంటాకీసు వద్ద కేశన్నకు రియల్‌ఎస్టేట్ కు సంబందించి ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. కార్యాలయంలో కేశన్న ఉన్న సమ యంలో సుబ్బారావు కొడవలితో దాడి చేసి పరారుఅయ్యాడు ఈ సంఘటనలో కేశన్నకు తలకు,చేతులకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటీన అనంతపురం లోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలి ంచారు. అనంతపురం వన్‌టౌన్ సిఐ,పోలీసు సిబ్బంది సంఘటన స్థలా నికి వెల్లి పరిశీలించి కేసునమోదుచేసుకొని దర్యా ప్తుచేస్తున్నారు.సంఘటనకు సంబందించి పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.



హత్యాయత్నానికి గురైయిన సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న



తలకు,చేతలకు బలమైన గాయాలు

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలువ - ఘనంగా స్వాగతం పలికిన ఆర్యవైశ్యులు

కనేకల్లు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత దేవాలయం నందు నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు శాలువా కప్పి పూలమాలవోలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ గుప్తా సభ్యులు సప్తగిరి తిమ్మప్ప ఆర్కే బద్రీనాథ్ బలరాం రాఘవేంద్ర గుప్తా ఆనంద రాజులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు



అమ్మవారు దర్శించుకున్న ఎమ్మెల్యే కాలువ